ANN తెలుగు

Follow: @ANNTELUGU

30-05-2025

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 177 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

## ఆఫ్ ది రికార్డులో కవిత మాట్లాడింది నిజమే

- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్
- పెద్ద ప్యాకేజీ దొరికితే బీజేపీ నేతలు బీఆర్ఎస్‌తో కలుస్తారని వ్యాఖ్య
- అభ్యర్థుల ఎంపిక కూడా వారే నిర్ణయిస్తారని ఆరోపణ
- గతంలోనూ ఇలాంటి కుమ్మక్కులతో పార్టీ నష్టపోయిందని ఆవేదన
- సొంత నేతల వల్లే బీజేపీ అధికారంలోకి రాలేకపోయిందని విమర్శ



03

## ఎప్పుడైనా బీజేపీలోకి హరీశ్

- నాక్ ఔట్ మ్యాచ్‌లో కవిత బయటకు
- బీజేపీ, బీఆర్ఎస్ అక్రమ సంబంధం బయటపెట్టినందుకు థ్యాంక్స్
- గాలి మోటర్ అంటూ సీఎంపై విమర్శలు బంద్ పెట్టండి
- గాలి మాటలు చెప్పేటోళ్లు గాల్లో కలిసే రోజులు వచ్చాయ్
- కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి



03

## ట్రంప్ చెబితే కాల్పులు విమరణనా?

- దేశ ప్రజల మనోభావాలు తాకట్టు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే తెలియాలి
- పాక్‌పై పోరాటం చేసిన సైనికులకు సెల్యూట్
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



03




మావోయిస్టు కీలక నేత

## హిడ్మా అరెస్టు

- ఒడిషాలోని కోరాపూట్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఏకే 47 తో పాటు పలు పేలుడు పదార్థాలు స్వాధీనం
- కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

వివరాలు 2లో



పీఓకే ప్రజలు మనవాళ్లే,

## తిరిగి వస్తారు

- రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్ తో మన దేశీయ వ్యవస్థల శక్తి ప్రపంచానికి తెలిసిందన్న వ్యాఖ్య
- దేశ రక్షణకు "మేకిన్ ఇండియా" కీలకమని రుజువైందని వెల్లడి

వివరాలు 3లో



# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

## నేనే వద్దని అడ్డుకున్నా

## నా జోలికొస్తే ఖబడ్దార్

ట్విట్టర్ లో పోస్టులు పెడితే పార్టీ నడుస్తదా?

దేశం బయట ఐటీ సెల్ పెట్టి నాపై పోరాడుతామంటే ఎలా?

ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?

నేను ఎంపీగా పోటీచేస్తే.. కుట్రపూరితంగా ఓడించారు

అమెరికా వెళ్ళడానికి 20రోజుల ముందునుండే నా పై కుట్రలు

అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారు

కేటీఆర్ టార్గెట్ గా భగ్గుమన్న కవిత

మీడియాతో చిట్ చాట్ లో సంచలనాలు

### కవిత చిట్ చాట్ హైలెట్స్

- నేను మా డాడీకి వంద లెటర్లు రాసిన.. ఎప్పుడైనా చదివి చించేవారు
- నా ఖర్మ ఏంటో ఈ సారి చించలేదు.. ఆ లెటర్ బయటికెలా వచ్చింది
- లిక్కర్ కేసు టైం లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేద్దామనుకున్నా
- రాజకీయ కక్షతో నీపై కేసు పెట్టారు..రాజీనామా వద్దని కేసీఆర్ వారించారు
- నేను కన్ ఫ్యూజ్ లో లేను.. క్లారిటీతో ఉన్నా.. కాంగ్రెస్ లో చేరను
- కొత్త పార్టీ అవసరం లేదు. ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలు
- కేసీఆర్ గారికి నోటీసిస్తే.. ఏ కార్యాచరణ తీసుకున్నారు?
- చంద్రబాబు బనకచర్ల కడుతుంటే నాకు నీతులుచెప్పే బిఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారు?
- బిఆర్ఎస్ చేయాల్సిన పనిని జాగృతి ద్వారానే సగం చేస్తున్నాం
- బిఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం కాకుండా అడ్డుకున్న
- నేను ఆరు నెలలు కాదు ఏడాది జైల్లో ఉంటాను అని చెప్పాను
- ట్విట్టర్ లో పోస్టులు పెడితే పార్టీ నడుస్తుందా
- పార్టీ నాయకుల కాలేజీలపైకి బుల్డోజర్లు వెళ్తే అడ్డుకున్నామా...?
- కాంగ్రెస్,బిజెపి పార్టీల నేతలతో కొందరు సఖ్యతగా వుంటున్నారు
- పార్టీలో కోవర్టులు ఉన్నారని అంటే కోవర్టులు లేకుండా చూసుకోవాలి
- నాపైన పడి ఏడిస్తే ఏమొస్తుంది

**హైదరాబాద్, మహా**

బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసేందుకు ప్రయత్నాలు చేశారని, తాను జైలులో ఉన్నపుడే ఆ ప్రతిపాదన వస్తే తీవ్రంగా వ్యతిరేకించానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుండ బద్దలు కొట్టారు. అందుకే తనను రేవంత్ రెడ్డి కోవర్టు అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారంటూ పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి విమర్శలు చేశారు. పెయిడ్ పోస్టులతో బద్నాం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు.

మిగతా 2లో

# 5 కమిటీలు



టీపీసీసీ అదనపు కమిటీలకు గ్రీన్ సిగ్నల్

22మందితో పీఏసీ

క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ గా మల్లు రవి

డీలిమిటేషన్ కమిటీ ఛైర్మన్ గా వంశీచంద్ రెడ్డి

నేడు లేదా రేపు పీసీసీ కార్యవర్గం ప్రకటన

**హైదరాబాద్, మహా:** ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు ఏఐసీసీ పచ్చ జెండా ఊపింది. 22మందితో పొలిటికల్ అఫైర్స్ కమిటీ, 15మందితో అడ్వైజరీ కమిటీ, ఏడుగురితో డీలిమిటేషన్ కమిటీ, 16మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ, ఆరుగురితో డిసిప్లెనరీ యాక్షన్ కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.

మిగతా 3లో

# మోదీ చెల్లని రూపాయి

## ట్రంప్‌కు భయపడి యుద్ధం ఆపారు

పాక్‌ను ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేయాలని కోరాం

భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ వద్ద తాకట్టు పెడతారా?

గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలుస్తాడు

మీ సొంత వ్యవహారమా? ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం

యుద్ధం అంటే ఉపన్యాసాలు కాదు.. దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి

భారత్ దిక్కు చూడాలంటే బొందపెడ్తామని ఇందిరా గాంధీ హెచ్చరించారు

పాక్‌ను ఓడించాలంటే ప్రధాని మోదీ ఇప్పటికైనా ఆమె బాటలో నడువాలె

ప్రధాని మోదీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్

బాచుపల్లిలో నిర్వహించిన 'జై హింద్ యాత్ర'కు భారీ స్పందన

పాల్గొన్న పీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



> యుద్ధంలో పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసింది?. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపాం. 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదు.. యుద్ధం ఆపేశారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్‌ను రెండు ముక్కలు చేసేవారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పీవోకేను లాక్కొనేవారు.
> -రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం

**మహా:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారని, ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని గుర్తు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజేఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగింది.

మిగతా 2లో


# కవిత ఏం మాట్లాడిందో తెలీదు

## ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుంది

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వ పాఠశాలలను రేవంత్ మూసేసే కుట్ర
- మన ఊరు-మనబడి ఈ ప్రభుత్వానికి ఎందుకు నచ్చలేదు?
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్

02





# అవార్డు నీకే.. పుష్ప

## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

- ఉత్తమ చిత్రం కల్కి 2898 ఏడీ
- గద్దర్ అవార్డులను ప్రకటించిన జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ
- పద్నాలుగేళ్ళ తర్వాత సినీ అవార్డుల ప్రకటన
- తెలుగు చిత్రసీమలో కొత్త జోష్
- జయసుధ, జ్యూరీ సభ్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
- విజేతలకు ఎన్టీఆర్ అభినందనలు

పద్నాలుగేళ్ళ తర్వాత తెలుగు చిత్రసీమకు అవార్డుల కళ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల, సహజనటి జయసుధ సారధ్యంలోని కమిటీ చిత్తశుద్ధితో ఈ మహా కార్యక్రమానికి ఓ రూపం వచ్చింది. ప్రముఖ కళాకారుడు గద్దర్ పేరుతో తెలుగు సినిమా అవార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించడంతో పాటు వడివడిగా కార్యాచరణ చేపట్టారు. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జ్యూరీ ఏర్పాటు అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా విజేతల వివరాలను అవార్డుల కమిటీ చైర్మన్ జయసుధ, ఎఫ్ డిసి ఛైర్మన్ దిల్ రాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు. జ్యూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. గద్దర్ ఫిల్మ్ అవార్డుల విజేతలను గురువారం జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ ప్రకటించారు. ఉత్తమ నటుడిగా 'పుష్ప 2' చిత్రానికి గానూ అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్ (35 ఇది చిన్న కథకాదు), ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్(కల్కి) ఎంపికయ్యారు. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2998ఏడీ' ఎంపిక అయ్యింది. రెండో, మూడో ఉత్తమ చిత్రాలుగా 'పొట్టేలు', 'లక్కీ భాస్కర్' ఎంపికయ్యాయి. - మహా, హైదరాబాద్

04

Jr NTR @tarak9999

Congratulations to all the winners of the Gaddar Telangana Film Awards 2024. It's truly heartwarming to see the Government of Telangana take this initiative starting this year.

Also, congrats to Ganesh Acharya ji on winning the Best Choreographer award for his work in Devara.

## అభిమానులకే అంకితం

అల్లు అర్జున్ హర్షం

వివరాలు 4లో

## గద్దర్ అవార్డులపై స్పందించిన జూ.ఎన్టీఆర్

వివరాలు 4లో



# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

## నేనే వద్దని అడ్డుకున్నా

## నా జోలికొస్తే ఖబడ్దార్

ట్విట్టర్‌లో పోస్టులు పెడితే పార్టీ నడుస్తదా?

దేశం బయట ఐటీ సెల్ పెట్టి నాపై పోరాడుతామంటే ఎలా?

ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?

నేను ఎంపీగా పోటీచేస్తే.. కుట్రపూరితంగా ఓడించారు

అమెరికా వెళ్ళడానికి 20రోజుల ముందునుండే నా పై కుట్రలు

అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారు

కేటీఆర్ టార్గెట్ గా భగ్గుమన్న కవిత

మీడియాతో చిట్ చాట్ లో సంచలనాలు

### కవిత చిట్ చాట్ హైలెట్స్

- నేను మా డాడీకి వంద లెటర్లు రాసిన.. ఎప్పుడైనా చదివి చించేవారు
- నా ఖర్మ ఏంటో ఈ సారి చించలేదు.. ఆ లెటర్ బయటికెలా వచ్చింది
- లిక్కర్ కేసు టైం లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేద్దామనుకున్నా
- రాజకీయ కక్షతో నీపై కేసు పెట్టారు..రాజీనామా వద్దని కేసీఆర్ వారించారు
- నేను కన్ ఫ్యూజ్ లో లేను.. క్లారిటీతో ఉన్నా.. కాంగ్రెస్ లో చేరను
- కొత్త పార్టీ అవసరం లేదు. ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలు
- కేసీఆర్ గారికి నోటీసిస్తే.. ఏ కార్యాచరణ తీసుకున్నారు?
- చంద్రబాబు బనకచర్ల కడుతుంటే నాకు నీతులుచెప్పే బిఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారు?
- బిఆర్ఎస్ చేయాల్సిన పనిని జాగృతి ద్వారానే సగం చేస్తున్నాం
- బిఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం కాకుండా అడ్డుకున్న
- నేను ఆరు నెలలు కాదు ఏడాది జైల్లో ఉంటాను అని చెప్పాను
- ట్విట్టర్ లో పోస్టులు పెడితే పార్టీ నడుస్తుందా
- పార్టీ నాయకుల కాలేజీలపైకి బుల్డోజర్లు వెళ్తే అడ్డుకున్నామా...?
- కాంగ్రెస్,బిజెపి పార్టీల నేతలతో కొందరు సఖ్యతగా వుంటున్నారు
- పార్టీలో కోవర్టులు ఉన్నారని అంటే కోవర్టులు లేకుండా చూసుకోవాలి
- నాపైన పడి ఏడిస్తే ఏమొస్తుంది

**హైదరాబాద్, మహా :** బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసేందుకు ప్రయత్నాలు చేశారని, తాను జైలులో ఉన్నపుడే ఆ ప్రతిపాదన వస్తే తీవ్రంగా వ్యతిరేకించానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుండ బద్దలు కొట్టారు. అందుకే తనను రేవంత్ రెడ్డి కోవర్టు అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారంటూ పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి విమర్శలు చేశారు. పెయిడ్ పోస్టులతో బద్నాం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడాలి కానీ, నాపై దాడి చేస్తే ఎలా?. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాను అని కవిత స్పష్టం చేశారు. గురువారం బంజారా హిల్స్ లోని తన నివాసంలో కవిత మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా బిజెపిలో బిఆర్ఎస్ విలీన ప్రతిపాదన నుండి అనేక అంశాలు కుండబద్దలు కొట్టినట్లు తేల్చేశారు.

**నామీద ఏడిస్తే ఏమొస్తది**

తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. దొంగల్ని పట్టుకోమంటే చేతగాక నాపై ప్రతాపం చూపుతారా?. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తే ఎలా? అన్నకవిత, పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్న వారు ఆలోచించుకోవాలని సూచించారు.ఇంటి ఆడబిడ్డ మీద పెయిడ్ పోస్టులు పెట్టిస్తే మర్యాద అవుతుందా..? అని ప్రశ్నించారు. మా నాన్నకు నేను లేఖ రాస్తే నీకు నొప్పి ఏంటిరా బై..? అంటూ ప్రశ్నించారు. తాను బీజేపీలో విలీనాన్ని వ్యతిరేకించినందునే రేవంత్ రెడ్డి కోవర్టులని తనపై పడి ఏడుస్తున్నారని అన్నారు. నామీద పడి ఏడ్వడం కాదు పార్టీని నడపడం, కార్యాచరణ తీసుకోవడం చేయండి అని సూచించారు.

**బీజేపీ వాళ్లు హాస్పిటల్ పెడితే వెళ్లిందెవరు?**

తమ నాయకుడు కేసీఆర్ అని, ఆయన నాయకత్వంలో తప్ప ఇతరుల లీడర్ షిప్ లో పనిచేయబోనని కవిత అన్నారు. తనను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదని అన్నారు. బీజేపీ వాళ్లు హాస్పిటల్ పెడితే వెళ్లిందెవరని పరోక్షంగా హరీశ్ రావును ఉద్దేశించి కవిత ప్రశ్నించారు..? తాను నల్లికుట్ల రాజకీయాలు చేయనని కూడా అన్నారు. పార్టీలో కొందరు తనకు వ్యతిరేకంగా డ్రైవ్ చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో కోవర్టులున్నారని తనమీద పడి ఏడ్వడం కరెక్ట్ కాదన్నారు.

**ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలు**

తాను కన్ఫ్యూజన్ లో లేనని, క్లారిటీతోనే ఉన్నానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కాంగ్రెస్ మునిగే నావ అని, ఆ పార్టీలో చేరబోనని చెప్పారు. రాహుల్ గాంధీ కరెక్టుగా ఉంటే దేశానికి బీజేపీ దరిద్రం పట్టకపోయేదని అన్నారు. తనకు కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలని అన్నారు. తాను అమెరికా కి వెళ్లే 20 రోజుల ముందు నుంచి వరుసగా తనపై కుట్రలు మొదలయ్యాయని అన్నారు. ఈ విషయాన్ని అప్పుడే చెప్పానని అన్నారు. అమెరికాకి పొయ్యి వచ్చేలోపు ఆ కుట్రలు చేసేశారని చెప్పారు. పార్టీలో కోవర్టులు ఎవరు.. ఎందుకు వాళ్ళను కట్టడి చేయడం లేదని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ కి ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్థాపించిన సాంస్కృతిక విభాగమే జాగృతి అని అన్నారు. అప్పుడు చురుగ్గా పనిచేశామని తర్వాత కేసీఆర్ సూచనతో స్లో అయ్యామని అన్నారు. ఇప్పుడు మళ్లీ రేవంత్ లాంటి ఉద్యమ ద్రోహి సీఎంగా ఉండడం తో మళ్లీ ఆక్టివ్ చేస్తున్నామని చెప్పారు. తాను ఏ తప్పు చేయలేదని, తల వంచనని క్లారిటీ ఇచ్చారు.

**పార్టీలోంచి నన్ను పంపే దమ్ము ఎవరికీ లేదు**

'మా నాయకుడు కేసీఆర్.. మా పార్టీ బీఆర్ఎస్..' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తనను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదని అన్నారు. మా డాడికి మాత్రమే నేను లేఖ రాసిన.. పార్టీ అధ్యక్షుడు కి కాదు.. ఆ లేఖ ఎవరు బయట పెట్టారో తేలాలని అన్నారు. తాను తన తండ్రికి వంద లేఖలు రాశానని.. ఆయన సాధారణంగా వాటిని చదివి చించేస్తారని.. ఈ సారి తన ఖర్మకు ఆయన చించేయలేదని అన్నారు. కేసీఆర్ ను కాపాడుకోవాలని అన్నారు.

### నాకు నీతులు చెప్పే నేతలు బనకచర్లపై స్పందించాలి

తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించలేదని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని కవిత అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్డీఏలో ఉన్నందున కేంద్రం ఏమీ అనదని ముందుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డితో భేటీ తర్వాతే చంద్రబాబు గోదావరి-బనకచర్ల చేపట్టారని తెలిపారు. అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌లో తనకు నీతులు చెబుతున్న నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు. గోదావరి-బనకచర్ల అంశం వచ్చినప్పుడు పెద్దఎత్తున కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

### నా ఫీడ్ బ్యాక్ ఎలా లీకయింది?

'నేను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయ్యింది? కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన తప్ప చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి.' అని కవిత అన్నారు.

### ట్విట్టర్‌లో పోస్టు పెడితే చాలా?

బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ కే పరిమితమైందని కేటీఆర్ ను ఉద్దేశించి కవిత అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే ట్విట్టర్ లో పోస్ట్ చేస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు. తన పై విమర్శలు చేసే వాళ్ళు తెలంగాణ తల్లి విగ్రహం మార్చితే ఏం చేశారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు జరగాలని కానీ అలా జరగలేదని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే అదానీ గురించి మాట్లాడటం ఏమిటన్నారు. రాష్ట్రానికి తెలంగాణ తల్లి ముఖ్యమా..? అదానీనా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసు వస్తే పార్టీగా ఏమీ చేయలేదని అన్నారు. పార్టీ లో చర్చ కూడా జరగలేదని, ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో నాయకుడికి నోటీసువస్తే హడావుడి చేశారన్నారు.

# కవిత ఏం మాట్లాడిందో తెలీదు

## ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుంది

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వ పాఠశాలలను రేవంత్ మూసేసే కుట్ర
- మన ఊరు-మనబడి ఈ ప్రభుత్వానికి ఎందుకు నచ్చలేదు?
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్

**మహా:** విద్యను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, గత పదేళ్లలో విద్యకు కేసీఆర్ ఏం చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత ఏం మాట్లాడిందో తనకు తెలీదని, ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుందని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వ్యతిరేకించడం లేదు. విధానపరమైన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.80 కోట్లని ఒకసారి.. మరోసారి 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అన్నారు. ఇప్పుడేమో రూ. 200 కోట్లకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంటున్నారు. ఇలా ఎందుకు అంచనాలు పెంచుతున్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పండి' అంటూ సబితా ప్రశ్నించారు. ఏడాది కాలంగా విద్యలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?. ఎన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి. భవనాలు మాత్రమే కడితే సరిపోదు. సిలబస్‌లో ఏం మార్పు తెస్తున్నారు. ఆ స్కూళ్లలో ఎవరికి అడ్మిషన్స్ ఇస్తారు. సైనిక్, నవోదయ, మోడల్, మన ఊరుమనబడి, మండల స్థాయి స్కూళ్లను ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలని' కోరారు.



**ఉద్యోగాలు ఇచ్చారా?..**

తమ హయంలో ఉద్యోగాలే ఇవ్వలేదనీ రేవంత్ మాట్లాడుతున్నారని, ఏడాదికి మీరు ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. కుల వృత్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బర్లు, గొర్లు పంచారని, రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. ఉన్న ప్రభుత్వ పాఠశాలలను రేవంత్ మూసేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల మూసి వేతపై అసెంబ్లీలో ప్రశ్న అడిగితే సమాధానం లేదని, 2 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసేశారని కామెంట్స్ చేశారు. మన ఊరుమనబడి ఈ ప్రభుత్వానికి ఎందుకు నచ్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను ఆయన కుటుంబ సభ్యులను విమర్శించడం తప్ప సీఎం రేవంత్ రెడ్డికి ఏదీ చేత కావడం లేదన్నారు. విద్యా కమిషన్ వేసి ఏడాది అవుతుందని, ఏ ఘనత సాధించారో చెప్పాలన్నారు. విద్యా శాఖ మంత్రిగా కూడా రేవంత్ రెడ్డే ఉన్నారని, అయినా విద్యా శాఖలో గతంలో కన్నా అదనంగా చేసిన పనేమీ లేదని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

# మోదీ చెల్లని రూపాయి




(మొదటి పేజ తరువాయి)


ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. భారత్‌పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులను తుదముట్టించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా ప్రజలు గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తు చేసుకున్నారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**దేశానికి ఆయనే అవసరం..**

యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా? అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారని తెలిపారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరా గాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారని, గాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదని చెప్పారు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ఇందిరా గాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలని డిమాండ్ చేశారు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా? అంటూ ప్రశ్నించారు. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదని, దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. తాము నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు.. సైనికుల ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికన్నారు. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ అని, దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం అంటూ దుయ్యబట్టారు. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నామని, ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పాలని సవాల్ విసిరారు. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధాని మోదీకి సూచించామంటూ సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.

# పీఓకే ప్రజలు మనవాళ్లే తిరిగి వస్తారు

- రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



**మహా :** భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. "గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు. "ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తు చేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్టు

## ఒడిషాలోని కోరాపూట్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు

### ఏకే 47 తో పాటు పలు పేలుడు పదార్థాలు స్వాధీనం.. కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

**మహా :** ఏవోబీలో కీలక నేత కుంజం హిడ్మా అరెస్ట్ అయ్యారు. కొరాపూట్‌లో హిడ్మాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి ఏకే 47తో పాటు పలు పేలుడు పదార్థాలకు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇక మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషర్ కగార్ కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఎన్‌కౌంటర్ తర్వాత ఆపరేషన్ కగార్ మరింత దూకుడుగా కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఏవోబీ ప్రాంతంవైపు కూడా పెద్ద ఎత్తున భద్రతా బలగాలు దృష్టి సారించాయి. ముఖ్యంగా ఒడిశాలో కొన్ని ప్రాంతాల నుంచి భారీగా పేలుడు పదార్థాలును తీసుకువస్తున్నారన్న విశ్వసనీయ వర్గాల సమాచారంలో పక్కా పథకం ప్రకారం హిడ్మాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక ఏవోబీకి సంబంధించి ఆపరేషన్ కగార్‌లో పెద్ద ఎత్తన కీలక నేతలంతా నేలరాలుతున్నారు. గత సంవత్సర కాలంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. అనేక మార్లు భద్రతా బలగాలతో మావోయిస్టుల ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చాలా మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు కీలక నేతలు కూడా ఎన్‌కౌంటర్‌లో మరణించారు. చాలా కాలంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న నేపథ్యంలో మావోయిస్టుల వద్ద ఉన్న ఆయుధాలు కూడా పూర్తి స్థాయిలో అడుగంటిన పరిస్థితి. పేలుడు పదార్థాలు, జిలిటెన్ స్టిక్స్, బాంబులకు సంబంధించిన ఎక్స్‌పోసివ్ మెటీరియల్ మొత్తం మావోయిస్టుల వద్ద అడుగంటినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒడిశా నుంచి పెద్ద సంఖ్యలో పేలుడు పదార్థాలను ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోకి రవాణా చేస్తున్న సమయంలోనే మావోయిస్టు కీలక నేత హిడ్మాను ఒడిశా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# సీఎం రేవంత్‌కు థ్యాంక్స్..

**అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన కృతజ్ఞతలు**

**అవార్డులు దక్కిన వారికి శుభాకాంక్షలు తెలిపిన మెగాస్టార్**

**గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రకటనపై చిరంజీవి సంతోషం**



**మహా:** రేవంత్ సర్కార్ ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్2024 పట్ల సినీ ప్రముఖుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ అవార్డుల ప్రకటనపై తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువారం ఎక్స్ వేదికగా అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సినిమా అవార్డుల సంప్రదాయాన్ని తిరిగి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సందేశంలో, 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటుడికి, సాంకేతిక నిపుణుడికి ఇది ఎంతో ప్రేరణనిస్తుంది' అని పేర్కొన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ అవార్డుల సంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించడం గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, సంబంధిత శాఖ మంత్రులకు, అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆఫ్ ది రికార్డులో కవిత మాట్లాడింది నిజమే

## బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్

**పెద్ద ప్యాకేజీ దొరికితే బీజేపీ నేతలు బీఆర్ఎస్‌తో కలుస్తారని వ్యాఖ్య**

**అభ్యర్థుల ఎంపిక కూడా వారే నిర్ణయిస్తారని ఆరోపణ**

**గతంలోనూ ఇలాంటి కుమ్మక్కులతో పార్టీ నష్టపోయిందని ఆవేదన**

**సొంత నేతల వల్లే బీజేపీ అధికారంలోకి రాలేకపోయిందని విమర్శ**



**మహా :** సొంత పార్టీ నేతలపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆఫ్ ద రికార్డులో చేసిన వ్యాఖ్యలు వాస్తవమేనని ఆయన సమర్థించారు. పెద్ద మొత్తంలో ప్యాకేజీ లభిస్తే బీజేపీకి చెందిన కొందరు నేతలు బీఆర్ఎస్ పార్టీతోనూ కలిసిపోతారని ఆయన ఆరోపించారు. రాజాసింగ్ మాట్లాడుతూ, "భారీ ప్యాకేజీ ఇస్తే బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌తో కలిసిపోతారు. అంతేకాకుండా, బీజేపీ తరపున ఎవరు, ఎక్కడ నుంచి పోటీ చేయాలో కూడా వారే నిర్ణయిస్తారు. గతంలోనూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దానివల్లే పార్టీ తీవ్రంగా నష్టపోయింది" అని తెలిపారు. ప్రతి ఎన్నికల్లోనూ కొందరు బీజేపీ నేతలు ఇతర పార్టీలతో కుమ్మక్కయ్యారని, ఈ అంతర్గత కుమ్మక్కుల వల్లే పార్టీకి నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ ఎందుకు అధికారంలోకి రాలేకపోయిందో ఆత్మపరిశీలన చేసుకోవాలని రాజాసింగ్ సూచించారు. "వాస్తవానికి మన పార్టీ ఎప్పుడో అధికారంలోకి రావాల్సింది. కానీ, ఇతర పార్టీల నాయకులతో మన సొంత పార్టీ నేతలు కుమ్మక్కు కావడం అందరికీ తెలిసిన విషయమే" అని ఆయన వ్యాఖ్యానించారు.

బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై గత కొంత కాలంగా రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు. వీలున్నప్పుడల్లా ఆయన రాష్ట్ర నాయకత్వంపై తన అక్కసును వెల్లగక్కుతున్నారు. వాస్తవానికి గత కొన్నాళ్ళుగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో రాజాసింగ్‌కు పొసగడం లేదు. గతంలో సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో కొంత పార్టీకి సమయం కేటాయించినప్పటికీ కిషన్ రెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈయన పార్టీ కార్యక్రమాల పట్ల అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర నాయకులు కొంత మంది కాంగ్రెస్ నాయకత్వంతో పాటు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉన్నారని, తమకు కావాల్సిన పనులను సీఎంను కాకపట్టి పూర్తి చేయించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. అయితే తాజాగా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై రాజాసింగ్ ఘాటుగా స్పందించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది.



# ట్రంప్ చెబితే కాల్పులు విమరణనా?

- **దేశ ప్రజల మనోభావాలు తాకట్టు**
- **ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే తెలియాలి**
- **పాక్‌పై పోరాటం చేసిన సైనికులకు సెల్యూట్**
- **టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**మహా:** పహల్గామ్ ఘటన నేపథ్యంలో మాజీ ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతి ఒక్కరూ గుర్తు తెచ్చుకున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై వీరోచిత పోరాటం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. గురువారం జై హింద్ యాత్ర అనంతరం మేడ్చల్ సభలో మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సైనికులు ఫైట్ చేశారని, పాకిస్థాన్‌లోకి వెళ్లి తీవ్రవాద సంస్థలను ధ్వంసం చేసిన భారత సైనికుల పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దేశ సార్వభౌమ అధికారానికి భంగం కలిగించాలని పాకిస్థాన్ ప్రయత్నిస్తే అపర ఖాళీ మాత ఇందిరాగాంధీ పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పి బంగ్లాదేశ్‌ను ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఇందిరా గాంధీని సాక్ష్యాత్తు పార్లమెంటులోనే బీజేపీ నాయకులు గురుతుల్యులుగా భావించే వాజ్ పాయ్ అపర ఖాళీ మాతగా అభివర్ణించారని గుర్తు చేశారు. ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేయడం ఏమిటో? నరేంద్ర మోదీకే తెలియాలన్నారు. దేశ ప్రజల మనోభావాలను తాకట్టు పెట్టారన్నారు.

## నాక్ ఔట్ మ్యాచ్‌లో కవిత బయటకు

- **బీజేపీ, బీఆర్ఎస్ అక్రమ సంబంధం బయటపెట్టినందుకు థ్యాంక్స్**
- **గాలి మోటర్ అంటూ సీఎంపై విమర్శలు బంద్ పెట్టండి**
- **గాలి మాటలు చెప్పేటోళ్లు గాల్లో కలిసే రోజులు వచ్చాయ్**
- **కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి**

# ఎప్పుడైనా బీజేపీలోకి హరీశ్



**మహా:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నాక్ ఔట్ మ్యాచ్‌లో బయటికి వచ్చారని కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎప్పుడైనా బీజేపీలోకి వెళ్లొచ్చని జోస్యం చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ అక్రమ సంబంధం బయటపెట్టిన కవితకు కృతజ్ఞతలు అంటూ సెటైర్లు వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని వారి పార్టీ గెలిపించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ చరిత్ర తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ లీడర్లు నోటి దురుసు తగ్గించుకుంటే మంచిదని ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో ఏ మేరకు దుబార ఖర్చు చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మాధ్యమాలు, వాళ్ల అనుబంధ మీడియా సంస్థలు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక గాలిమోటరు కొంటున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో రాజకీయాలు చేస్తానని, దేశమంతా స్పెషల్ ఫ్లైట్‌లు వేసుకొని తిరిగిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి ఉన్నదన్నారు. కమీషన్లతో వందల కోట్ల రూపాయలతో గాలి మోటార్లు కొనుక్కున్నటువంటి శక్తికి బీఆర్ఎస్ పార్టీ ఎదిగిన సంగతి అందరికి తెలుసని కౌంటర్ ఇచ్చారు. తమ ప్రభుత్వం పవర్‌లోకి వచ్చాక అలాంటి ఖర్చులన్నీ తగ్గించేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ మనిషిలా ఇండిగో ఎకానమీ క్లాస్‌లో వెళ్తున్నారని గుర్తు చేశారు. కాస్మోటిక్స్ చార్జీలు, డైట్ చార్జీలు, ఉద్యోగాలు, ప్రజల ఆరోగ్యం వంటి ప్రాధాన్యలతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని సామ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# 5 కమిటీలు



**టీపీసీసీ అదనపు కమిటీలకు గ్రీన్ సిగ్నల్**

**22మందితో పీఏసీ**

**క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా మల్లు రవి**

**డీలిమిటేషన్ కమిటీ చైర్మన్ గా వంశీచంద్ రెడ్డి**

**నేడు లేదా రేపు పీసీసీ కార్యవర్గం ప్రకటన**

(మొదటి పేజ తరువాయి)

పొలిటికల్ అఫైర్స్ కమిటీలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తో పాటు చల్లా వంశీచంద్ రెడ్డి, రేణుకా చౌదరి, బలరామ్ నాయక్, షబ్బీర్ అలీ, అజారుద్దీన్, ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్, బీర్ల ఐలయ్య, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, కుసుమ కుమార్, ఈరవత్రి అనిల్ కుమార్‌లు ఉన్నారు. అలాగే ఇక ఎక్స్ అఫీషియో మెంబర్లుగా ఏఐసీసీ సెక్రటరీలు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ హెడ్స్ వ్యవహరిస్తుండా, స్పెషల్ ఇన్వైటీస్‌గా క్యాబినెట్ మంత్రులు ఉండనున్నారు.

**అడ్వైజరీ కమిటీ**

మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్, హనుమంతరావు, జానారెడ్డి, కేశవరావు, మధుయాష్కీ గౌడ్, చిన్నారెడ్డి, గీతారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, టి. జయ ప్రకాశ్ రెడ్డి, జాఫర్ జావేద్, టి. జీవన్ రెడ్డి, సిరిసిల్ల రాజయ్య, రాములు నాయక్

**డీలిమిటేషన్ కమిటీ**

చల్లా వంశీచంద్ రెడ్డి (చైర్మన్), గద్వాల విజయలక్ష్మి, ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, శ్రవణ్ కుమార్ రెడ్డి, పవన్ మల్లాది, వెంకటరమణ

**సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ**

పి. వినయ్ కుమార్ (చైర్మన్), అద్దంకి దయాకర్, శంకరయ్య, బాలు నాయక్, ఎ.నర్సిరెడ్డి, ఆత్రం సుగుణ, రాచమళ్ల సిద్ధేశ్వర్, సంతోష్ కొలకొండ, పులి అనిల్ కుమార్, జూలూరి ధనలక్ష్మి, మజీద్ ఖాన్, రాములు, అర్జున్ రావు, శౌరి, కొల్లం వల్లభ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి

**డిసిప్లినరీ యాక్షన్ కమిటీ**

మల్లు రవి (చైర్మన్), శ్యామ్ మోహన్ (వైస్ చైర్మన్), నిరంజన్ రెడ్డి, కమలాకర్‌రావు, జాఫర్ జావేద్, జీవీ రామకృష్ణ

# పైరవీలు చేయొద్దు..

## పేదవాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు

**అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇండ్లు కట్టిస్తున్నాం**

**చరిత్రలో ఎన్నడూ ఈ ఏడాది ధాన్యం పండించారు.. 7 రోజుల్లో ఎకౌంట్లలో ధాన్యం డబ్బులు జమ చేస్తాం**

**నకిలీ విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి: భట్టి విక్రమార్క**

**ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్లీ రిపీట్ కావొద్దు: మంత్రి పొంగులేటి**

**ఖమ్మంలో మంత్రుల పర్యటన.. పాల్గొన్న కోమటిరెడ్డి, తుమ్మల**




**మహా:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది ధాన్యం పండించారని, 65 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతాంగం పండించారని తెలిపారు. గురువారం ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎంతోపాటు ఇంచార్జ్ మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడిందని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతాంగానికి వారం రోజుల్లో వారి ఎకౌంట్లలో డబ్బులు వేస్తామని చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయమని, రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రూ. 5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతరం ఇళ్ల మంజూరు ప్రక్రియ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలతో ఆడుకున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో నాలుగు లక్షల 50 వేల ఇళ్లు మంజూరు చేసి పేదలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలన్నారు.



# అవార్డు నీకే.. పుష్ప



## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

### ఉత్తమ చిత్రం కల్కి 2898 ఏడీ

**గద్దర్ అవార్డులను ప్రకటించిన జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ**

**పద్నాలుగేళ్ళ తర్వాత సినీ అవార్డుల ప్రకటన.. తెలుగు చిత్రసీమలో కొత్త జోష్**

**జయసుధ, జ్యూరీ సభ్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.. విజేతలకు ఎన్టీఆర్ అభినందనలు**

హైదరాబాద్, మహా : పద్నాలుగేళ్ళ తర్వాత తెలుగు చిత్రసీమకు అవార్డుల కళ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల, సహజనటి జయసుధ సారథ్యంలోని కమిటీ చిత్తశుద్ధితో ఈ మహా కార్యక్రమానికి ఓ రూపం వచ్చింది. ప్రముఖ కళాకారుడు గద్దర్ పేరుతో తెలుగు సినిమా అవార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించడంతో పాటు వడివడిగా కార్యాచరణ చేపట్టారు. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జ్యూరీ ఏర్పాటు అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా విజేతల వివరాలను అవార్డుల కమిటీ చైర్మన్ జయసుధ , ఎఫ్ డిసి ఛైర్మన్ దిల్ రాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు. జ్యూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. గద్దర్ ఫిల్మ్ అవార్డుల విజేతలను గురువారం జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ ప్రకటించారు. ఉత్తమ నటుడిగా 'పుష్ప 2' చిత్రానికి గానూ అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్ (35 ఇది చిన్న కథకాదు), ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి) ఎంపికయ్యారు. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2998ఏడీ' ఎంపిక అయ్యింది. రెండో, మూడో ఉత్తమ చిత్రాలుగా 'పొట్టేలు', 'లక్కీ భాస్కర్' ఎంపికయ్యాయి.

### 2024 బెస్ట్ సినిమాలు ఇవే...

మొదటి ఉత్తమ ఫీచర్ చిత్రం: కల్కి 2898ఏడీ
రెండో ఉత్తమ ఫీచర్ చిత్రం: పొట్టేల్
మూడో ఉత్తమ ఫీచర్ చిత్రం: లక్కీ భాస్కర్
ఉత్తమ బాలల చిత్రం: 35 ఇది చిన్న కథ కాదు
హిస్టరీ విభాగంలో ఫీచర్ హెరిటేజ్ చిత్రం: రజాకార్
ఉత్తమ ప్రజాదరణ చిత్రం: ఆయ్
ఉత్తమ పరిచయ దర్శకుడు: యధువంశీ (కమిటీ కుర్రాళ్లు)

### వ్యక్తిగత విభాగాల్లో..

ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేదా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ గేయ రచయిత: చంద్రబోస్ (రాజు యాదవ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయా ఘోషల్ (పుష్ప 2సూసేకి అగ్గిరవ్వ)
ఉత్తమ హాస్యనటుడు: సత్య, వెన్నెల కిశోర్ (మత్తువదలరా 2)
ఉత్తమ బాలనటుడు: మాస్టర్ అరుణ్ దేవ్ పోతుల (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారిక (మెర్సీ కిల్లింగ్)
ఉత్తమ కథా రచయిత: శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత: వెంకి అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ సినిమాటోగ్రఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి)
ఉత్తమ ఎడిటర్: నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
ఉత్తమ ఆడియోగ్రాఫర్: అరవింద్ మేనన్ (గామి)
ఉత్తమ కొరియోగ్రాఫర్: గణేశ్ ఆచార్య (దేవర)
ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్: నితిన్ జిహానీ చౌదరీ (కల్కి)
ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్: కె. చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్‌స్టర్)
ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్: నల్ల శ్రీను (రజాకార్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్: అర్చనా రావు, అజయ్ కుమార్ (కల్కి)

### స్పెషల్ జ్యూరీ అవార్డుల కేటగిరీలో!

నటుడు దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్)
నటి అనన్య నాగళ్ల (పొట్టేల్), దర్శకులు సుజీత్, సందీప్ (క)
నిర్మాతలు ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లెపల్లి (రాజు యాదవ్)
స్పెషల్ జ్యూరీ స్పెషల్ మెన్షన్: ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా 2)
తెలుగు సినిమాలపై ఉత్తమ పుస్తకం: 'మన సినిమా ఫస్ట్ రీల్' (రెంటాల జయదేవ్)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి నివేదా థామస్(35 ఇది చిన్న కథకాదు)
ఉత్తమ దర్శకుడు నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయనటుడు ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయనటి శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు భీమ్స్(రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన)
ఉత్తమ నేపథ్యగాయని శ్రేయా ఘోషల్(పుష్ప 2)
ఉత్తమ గేయ రచయిత చంద్రబోస్ (రాజు యాదవ్)
మొదటి బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కల్కి
రెండో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ పొట్టేల్
మూడో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ లక్కీ భాస్కర్

**మొత్తం 11 కేటగిరీల్లో ఈ అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకు సంవత్సరానికి ఒక ఉత్తమ చిత్రానికి ఈ అవార్డులను ఇచ్చేవారు. ఆ సంవత్సరాలలో రిలీజ్ అయిన సెన్సార్ చిత్రాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. 2024 తర్వాత సంబంధించి అన్ని కేటగిరిల్లోనూ అవార్డులు ఇచ్చారు. తెలుగు సినిమాలతో పాటుగా ఉర్దూ చిత్రాలకూ అవార్డుల్లో ప్రాధాన్యతనిచ్చారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు సహా మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులు ఇచ్చారు. వీటితో పాటు ఎన్టీఆర్, పైడి జయరాజ్ , బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి - చక్రపాణి , కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లతో ప్రత్యేక అవార్డులను ప్రకటించారు. జూన్ 14న ఈ అవార్డులను ఇవ్వనున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది.**



## గద్దర్ అవార్డు రావడంపై స్పందించిన అల్లు అర్జున్

### ఈ పురస్కారాన్ని తన అభిమానులకు అంకితమిస్తున్నట్లు ప్రకటన

మహా : ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. "పుష్ప 2: ది రూల్" చిత్రానికి ఆయన ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. తనకు గద్దర్ అవార్డు రావడంపై అల్లు అర్జున్ స్పందించారు. తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో భాగంగా ఈ పురస్కారం తనకు దక్కిందని అల్లు అర్జున్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ఆనందం వ్యక్తం చేశారు. "ఈ చిత్రానికి గాను ఉత్తమ నటుడి అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు దక్కడం వెనుక చిత్ర బృందం యొక్క కృషి ఎంతో ఉందని అల్లు అర్జున్ అన్నారు. "ఈ క్రెడిట్ అంతా నా దర్శకుడు సుకుమార్ గారికి, నా నిర్మాతలకు, మొత్తం పుష్ప బృందానికి చెందుతుంది" అని ఆయన వివరించారు. సినిమా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరినీ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చివరగా, ఈ పురస్కారాన్ని తన అభిమానులకే అంకితమిస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. "ఈ అవార్డును నా అభిమానులందరికీ అంకితం చేస్తున్నాను. మీ నిరంతర మద్దతు నన్ను ఎప్పుడూ ఉత్తేజపరుస్తూనే ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.

## అభిమానులకే అంకితం - అల్లు అర్జున్ హర్షం

ఉత్తమ నటుడు కేటగిరిలో పుష్ప-2 సినిమాకు గాను అల్లు అర్జున్ పేరును తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డుపై అల్లుఅర్జున్ స్పందించారు. ఉత్తమ్ నటుడిగా ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నానని తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు ఘటన అంతా సుకుమార్, నిర్మాతలు, పుష్ప బృందానిదేనన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డును అభిమానులకు అంకితం ఇస్తున్నానని మీ తిరుగులేని మద్దతు నాకు స్ఫూర్తిని ఇస్తూనే ఉందని ఎక్స్ వేదికగా అల్లుఅర్జున్ పోస్టు చేశారు.


## స్పందించిన జూ.ఎన్టీఆర్..

ఇక దేవర మూవీకి గాను గణేష్ ఆచార్యకు బెస్ట్ కొరియోగ్రాఫర్ అవార్డు దక్కిన నేపథ్యంలో జూ.ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024 విజేతలందరికీ అభినందనలు. తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి ఈ చొరవ తీసుకోవడం నిజంగా హృదయపూర్వకంగా ఉందని ట్వీట్ చేశారు. ఉత్తమ చిత్రం కేటగిరిలో 'కల్కి'కి అవార్డు దక్కినందుకు వైజయంతీ మూవీస్ కృతజ్ఞతలు తెలిపింది. మా ప్రయాణాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరికి హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ ట్వీట్ చేసింది.

## మా బాధ్యత పెరిగింది

### .. రేవంత్ ప్రభుత్వానికి కల్కి టీమ్ థాంక్స్

కల్కి సినిమాకు రెండు అవార్డులు దక్కడంపై మూవీ టీం హర్షం వ్యక్తం చేసింది. ఉత్తమ చిత్రంగా (కల్కి) సినిమా, ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి) ఎంపికయ్యారు. ఇలా కల్కి సినిమాకే రెండు ముఖ్య అవార్డులు దక్కాయి. దీంతో కల్కి మూవీ టీమ్ ఈ అవార్డులపై స్పందించింది. ఈ అవార్డులు మా బాధ్యతను మరింత పెంచాయంటూ ప్రకటించింది. దీనిపై మూవీ నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ స్పందిస్తూ.. తమ చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో వచ్చిన కల్కి సినిమా భారీ హిట్ సాధించింది. ఫ్యూచరిస్టిక్ సినిమాగా వచ్చి ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టింది. కలియుగం అంతం నేపథ్యంలో పురాణాలను బేస్ చేసుకుని ఈ సినిమా వచ్చింది. బాహుబలి తర్వాత ప్రభాస్ కెరీర్ లో ఈ సినిమాతోనే భారీ హిట్ లభించింది.




# రాజకీయాల్లో ప్రకంపనలు సహజం

**బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్**

**మహా:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలో ఇంత ఆవేదనతో ఉంది అనే విషయం ఇప్పుడే తెలిసిందని, ఆమె వ్యాఖ్యలపై పార్టీలో చర్చ జరుగుతుందని ఆ పార్టీ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన చిట్ చాట్‌గా మీడియాతో మాట్లాడారు. కవితకు షోకాజ్ నోటీసు ఎలా ఇస్తామని, కవితతో మాట్లాడే ప్రయత్నం చేస్తామని, ఆమె సమస్యపై పార్టీలో తొందరలోనే కొలిక్కి వస్తుందని అనుకుంటున్నానని వెల్లడించారు. రాజకీయాల్లో ప్రకంపనలు సహజమని తెలిపారు. చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశామని అన్నారు. తమ పార్టీ మొదటిది కాదని.. చివరిది కాదని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో కరుణానిధి, అళగిరి, కనిమొళి ఫ్యామిలీల రాజకీయాలు చూశామని అన్నారు. ఎమ్మెల్సీ కవితలో అంత ఆవేదన ఉన్న విషయం ఇప్పుడే చూశానని చెప్పారు. పార్టీలోని సమస్యలు త్వరలోనే ఖచ్చితంగా సద్దుమణుగుతాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో టీడీపీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో కలిసి పనిచేసిందని గుర్తుచేశారు. ఒక్క బీజేపీతో మాత్రమే పని చేయలేదని, ఆ పార్టీతో కలిసి పని చేయాలనుకుంటే ఎప్పుడో పొత్తు పెట్టుకునే వాళ్లమని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం

**లిక్కర్ స్కామ్‌లో కవితను రక్షించేందుకే కుమ్మక్కు**

**కలిసే రాజకీయాలు చేస్తున్నాయని అప్పుడే చెప్పినం**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్.. బీజేపీకి సపోర్ట్ చేసింది**

**కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**




**మహా:** కాంగ్రెస్ పార్టీకి కవిత అవసరం లేదని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు తెలంగాణలో రాజకీయ నాటకాలకు తెరలేపాయని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలతో ఈ విషయం స్పష్టమవుతోందని ఆరోపించారు. మద్యం కుంభకోణం కేసు నుంచి కవితను బయట పడేసేందుకే బీజేపీతో బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలు కుదుర్చుకుందని, తాము ముందు నుంచి భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని బీజేపీ వద్ద తాకట్టు పెట్టిందని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవడం, రాష్ట్రంలో బీజేపీ ఎనిమిది ఎంపీ స్థానాలను గెలుచుకోవడం వెనుక ఈ రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహనే కారణమని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్.. బీజేపీకి మద్దతు ఇచ్చిందని కూడా ఆయన ఆరోపించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజాధనాన్ని దోచుకున్న 'దెయ్యాలు' ఎవరో కల్వకుంట్ల కవితకు చిత్తశుద్ధి ఉంటే బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. కేవలం లేఖలు రాయడం, మాటలు చెప్పడం ద్వారా కాకుండా, వాస్తవాలను ప్రజల ముందు ఉంచినప్పుడే తెలంగాణ సమాజంలో కవితకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఆయన హితవు పలికారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. అందువల్ల, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దోపిడీకి పాల్పడిన వారందరిపై దర్యాప్తు సంస్థలకు కవిత వాంగ్మూలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి కవిత అవసరం లేదని మరోసారి వ్యాఖ్యానించారు.

# రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం కట్టుబడి ఉంది

**బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**కరీంనగర్, మహా:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూవస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు.202526 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150,రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

# కనీసం మద్దతు ధరకు కేంద్రం ఆమోదం

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రాథమిక మహా:** 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రికార్డు స్థాయిలో పెంచిన నరేంద్ర మోడీ, రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, అమీర్ పేట్ గ్రామంలోని అటల్ జీ వ్యవసాయ క్షేత్రంలో, బిజెపి కిసాన్ మోర్చా నాయకులు రైతులతో కలసి 14 రకాల పంటలకు నిన్న క్యాబినెట్ సమావేశంలో కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచినందుకు, ప్రధానమంత్రి మోడీకి అభినందనలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం ఆయన విలేకరులు సమావేశం మాట్లాడుతూ... 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వరకు దఫాల వారీగా కనీస మద్దతు ధరను రికార్డ్ స్థాయిలో పెంచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. భారతదేశ అభివృద్ధి వ్యవసాయంపై ఆధారపడి ఉన్నదని నరేంద్ర మోడీ విశ్వసిస్తున్నారని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆలోచనతోనే రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని శ్రీధర్ రెడ్డి అన్నారు. రసాయన ఎరువుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలకే రసాయన ధరలను అందించడంతోపాటు, వ్యవసాయ రంగంలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము నూతన వంగడాల ఆవిష్కరణ దిశగా, ప్రగతి పథంలో వ్యవసాయాన్ని తీసుకువెళ్లే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానంగా తెలంగాణలో వరి, ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి వార్తగా శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు. పత్తికి క్వింటాలకు 589, వడ్లకు క్వింటాలకు 69, జొన్నలకి క్వింటాలకు 328 రూపాయలు, వేరుశనగ క్వింటాలుకు 480, మొక్కజొన్న క్వింటాలకు 175, ఇలా 14 రకాల పంటలకు గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి, మాట తప్పడం విచారకరమని, రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజ్యాంగాన్ని బీజేపీ అనగదొక్కుతోంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, మహా :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనగా దొరుకుతోందని రాజ్యాంగం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఉదయం భూపాలపల్లి పట్టణంలోని 8, 27 వార్డులైన జవహర్ నగర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేసి, కార్యకర్తలు,నాయకులు, ప్రజలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. కాలనీలో యాత్ర మధ్యలో పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. జవహర్ నగర్ కాలనీలో కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఎమ్మెల్యే ముఖ్య ప్రారంభించారు. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. జవహర్ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నమున్సిపల్ నిధులు రూ.2 లక్షల వ్యయంతో వేసిన మంచి నీటి బోరు మోటారును స్విచ్చాన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చూడటమే తన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు పిప్పాల రాజేందర్, దేవన్, శిరుప అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గురుకులాల సమస్యలు పట్టని సాంఘీక సంక్షేమశాఖ

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వై ప్రణయ్**

**రాజేంద్రనగర్, మహా :** దళిత బిడ్డలంటే కాంగ్రెస్ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష. ఎస్సీ గురకులాల్లో టాయిలెట్లు, హాస్టల్ గదులను విద్యార్థులతో క్లీన్ చేయించాలని ఆదేశాలు ఇచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ న్ను విధుల నుంచి తొలగించాలి. రాష్ట్రంలో గురుకులాల సమస్యలు పట్టించుకోవడంలేదు. గురుకులాలు కార్యదర్శిగా వ్యవరిస్తున్నా సిఓఈ (సెంటర్ ఆఫ్ ఏక్సలెన్సీ) గురుకులాలలో కేవలం నీట్ జెయియి భోధిస్తున్నారు. ఇంటర్మీడియట్ రెండు నెలలు మాత్రమే భోధించి ఇంటర్మీడియట్ లో 95% మార్కులు వస్తేనే అడ్మిషన్లు ఉంచాలి.లేకుంటే వేరే సాధరణ గురుకులాలకు తరలించాలని ,ప్రభుత్వం మీపై ఇంత ఖర్చులు చేస్తే మిమ్మల్ని ఎందుకు ఉంచాలి అని కార్యదర్శి తన సోంత నిర్ణయాలు తీసుకుంటున్నారు ఇప్పుడే చదువులోకి వస్తున్న పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే చర్యలకు సోసైటి కార్యదర్శి తీసుకున్నారు. ఇంటర్ ఇంప్రూమెంట్ పరీక్షల ఫలితాలు రాకముందే నిర్ణయించి విద్యార్థులను వేరే పాఠశాలలకు పంపాలని ఆదేశాలు ఇవ్వడం ఏంటన్నారు. రాష్ట్రంలో 12 గురుకులాలు మూసివేసేందుకు నిర్ణయం, కోర్సుల ఏత్తివేత , అద్దె భవనాలకు చెల్లింపు చేయకపోవడం లాంటి గందరగోళ పరిస్థితులను గురుకుల సంస్థ చేస్తోంది. లెక్చరర్లను మార్చడం లాంటి చర్యలు కూడా తీసుకుని గురుకులాల్లో విద్యార్థులను చదువుకు మెల్లిమెల్లిగా దూరం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్ఎఫ్ఐ వై ప్రణయ్ మండిపడ్డారు.

# మే 31 తేదీన చలో వరంగల్

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం కిరణ్ మాదిగ**



**రంగారెడ్డి జిల్లా పరిధి మహా:** ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల కార్యకర్తల ఆధ్వర్యంలో చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆమనగల్ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం మాదిగ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం కిరణ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి జాతి కోసం ఉద్యమ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఎంఆర్పిఎస్ దండోరా ఉద్యమంలో సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి. ఈనెల 27 న ఢిల్లీలో మందకృష్ణ మాదిగకు అత్యున్నత అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈనెల 31వ తేదీన వరంగల్ కు చేరుకుంటారు. యావత్ మాదిగ జాతి మొత్తం జాతి మహాత్ముడైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలుకుదాం. ర్యాలీ విజయవంతం చేయడానికి రంగారెడ్డి జిల్లాలోని, ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండల, గ్రామం నుండి జన సమీకరణతో 31తేదీన చలో వరంగల్ కు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ కి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరి డ్రెస్ కోడ్ ధరించి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆమనగల్ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు మాదిగ, సోషల్ మీడియా ఇన్చార్జ్ జంతిక విజయ్ కుమార్ మాదిగ, సీనియర్ నాయకులు విజయ చందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువుల క్రయవిక్రయాలు చేయాలి



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి జిల్లాలో ఎరువుల వ్యాపారస్తులు ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులను విక్రయించాలని వ్యవసాయ శాఖ భూపాలపల్లి జిల్లా టెక్నికల్ ఏడిఏ బాబురావు తెలిపారు. ఈపాస్ మిషన్లో న్యూ సాఫ్ట్వేర్ అప్డేటెడ్ కార్యక్రమాన్ని గురువారం కాటారం రైతు వేదిక కార్యాలయంలో ప్రారంభించారు. వ్యవసాయ శాఖ డివిజన్లోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్రావు, పలిమెల, మండలాలకు చెందిన ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఎరువుల విక్రయాలను ఆధార్ బయోమెట్రిక్ అనుసంధానంగా అప్డేటెడ్ న్యూ వెర్షన్ సాఫ్ట్వేర్ను డీలర్లు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. పాతఈ పాస్ మిషన్లు కలిగిన డీలర్లకు కొత్త మిషన్లు సంబంధిత కంపెనీలు ఇస్తున్నట్లు ఏ డి ఏ బాబురావు తెలిపారు జిల్లాలో 335 మంది ఎరువుల వ్యాపారస్తులకు 315 మంది ఈ పాస్ మిషన్లు కలిగి ఉన్నారన్నారు. మొబైల్ ద్వారా సాఫ్ట్వేర్ చేస్తున్న డీలర్లకు కొత్త మిషన్లు ఇస్తామన్నారు భూపాలపల్లి వ్యవసాయ శాఖ డివిజన్లో బుధవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా శుక్రవారం వరకు డీలర్లందరూ తప్పకుండా సాఫ్ట్వేర్ను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్ ఇండెంట్ సూపరిండెంట్ శ్రీనివాస్, మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్, కాటారం ఏఓ పూర్ణిమ, మహాముత్తారం ఏ ఓ అనూష, మహాదేవపూర్ ఏవో సుప్రజ్యోతి, ఆర్ సిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# చంపాపేట్ లో నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ను ప్రారంభించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**బాలాపూర్ మహా:** ఆయుర్వేదిక్ భారతదేశానికి పుట్టినిల్లు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. చంపాపేట్ ఏర్పాటు చేసిన లో నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ను మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు. మన ఇంట్లో ఉన్న పోపుల బాక్సే ఆయుర్వేదిక్ మెడిసిన్ లాగా పనిచేస్తుందని ఈటెల రాజేందర్ అన్నారు. మానవ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆయుర్వేదిక్ ముందుంటుందని తెలిపారు. క్యాన్సర్ రాకుండా నివారించడం లో ఇమ్యూనిటీ పెంచడంలో ఆయుర్వేదిక్ ముందుంటుందని పేర్కొన్నారు. కరోనా టైంలో అన్ని దేశాలు బెంబేలెత్తి,కన్నీరు పెడుతుంటే ధైర్యంగా ఉన్న ఏకైక దేశం భారతదేశం అని అన్నారు. నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ప్రాక్టికల్ గా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈటెల రాజేందర్. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి,కార్పొరేటర్లు వంగ మధుసూదన్ రెడ్డి,ఆకుల శ్రీవాణి,జంగం శ్వేతా మధుకర్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ముఖేష్,తో పాటు పలువురు బీజెపి నాయకులు, పలు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాలలో అధిక ఫీజు వసూలు చేస్తే చర్యలు

**భూపాలపల్లి, మహా :** మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్.**




**రాజేంద్రనగర్, మహా:** టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ రంగారెడ్డి జిల్లా ఆరంఘర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో స్టేషనరీ వస్తువులను ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు పెన్నులు బట్టలు దుకాణాలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకునే సత్తా గల విద్యాధికారులు ఉన్నారాఅని ప్రశ్నించారు. ప్రైవేటు స్కూల్లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలి. పేద మధ్య తరగతి తల్లిదండ్రులను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దండుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో , తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టీఎస్ఎస్ఓ రాష్ట కో~ఆర్డినేటర్ కర్రే సుదర్శన్,టీఎస్ఎస్ఓ రాష్ట సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్,టీఎస్ఎస్ఓ రాష్ట నాయకులు.సుధాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గృహాలు మంజూరైన పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మహా :** రాష్ట్రంలో పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శంషాబాద్మున్సిపాలిటీ పరిధిలో మంజూరు అయిన 524 ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మహిళా బిల్డింగ్ లో మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కష్టసుఖాలు తెలిసివారికి అవసరమైన పథకాలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న వాటిని సద్వినియోగంచేసుకొలని సూచించారు. పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ 500000 లక్షల రూపాయల ఉచితంగా తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు పనిచేస్తున్న అధికారులను తప్పు పట్టడం మంచి పద్ధతి కాదు ఇందిరమ్మ గృహాలు రానివారు ఇంకా ఎవరైనా ఉంటే రాబోయే రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తాన్నానితెలిపారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత



**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్, మహా:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశ లు పోరాడి సాధించుకున్న ఉద్యమకారుల విషయంలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలూకా చైర్మన్ పి వెంకట్రాంరెడ్డి తదితర నాయకులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఆయా సమస్యలకు సంబంధించిన డిమాండ్లను వినతిపత్ర రూపంలో సమర్పించారు. ఉద్యమకారుల డిమాండ్లను వెంకటరామిరెడ్డి వివరిస్తూ.. నియోజక వర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి. ఉద్యమ కారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఉద్యమ కారుల కుట్టుంబాలకి 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. ఉద్యమ కారుల కొరకు రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి పత్రం ద్వారా చైర్మన్ వెంకటరామిరెడ్డి కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్ అమరవీరుల స్థూపం తెలంగాణ తల్లి విగ్రహం ఉద్యమకారులకు 250 గజాల స్థలం పై సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్, బాలు నాయక్, జాంగారి రవి, రవి కుమార్ గౌడ్, జాంగారి నర్సింహులు, అదెట్ల రాజు,మేకల వెంకటేష్, సుధాకర్, న్యాయవాది వాహేద్ ఘోరీ,విఠల్, రవుఫ్, సింగపగ శివ కుమార్, కాకునుర్ శివ రాములు, మహేందర్, ప్రసాద్, సురేష్, రజకమల్లేష్, తిగపుర్ సాయిలు, మెటే శ్రీనివాసులు, ఎల్లోజీ తదితరులు పాల్గొన్నారు..

## మైక్రోసాఫ్ట్, యోటా జట్టు.. ఏఐ వినియోగానికి మరింత జోరు




**న్యూఢిల్లీ:** భారత్‌లో కృత్రిమ మేధని (ఏఐ) మరింతగా వినియోగంలోకి తెచ్చే దిశగా మైక్రోసాఫ్ట్, యోటా డేటా సర్వీసెస్ చేతులు కలిపాయి. ఈ ఒప్పందం ప్రకారం యోటా ఏఐ క్లౌడ్ ప్లాట్‌ఫాం అయిన శక్తి క్లౌడ్‌లో మైక్రోసాఫ్ట్ తమ అజూర్ ఏఐ సర్వీసులను అందుబాటులోకి తెస్తుంది. దీంతో డెవలపర్లు, స్టార్టప్‌లు, కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇండియాఏఐ మిషన్‌లో భాగమైన సంస్థలకు అధునాతన సేవలు అందుబాటులోకి వస్తాయి. దేశీయంగా కృత్రిమ మేధ సామర్థ్యాలను పెంపొందించడం, నవకల్పనలను ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలను పటిష్టపర్చడం ద్వారా ఇండియాఏఐ మిషన్ లక్ష్యాల సాధనకు కూడా మైక్రోసాఫ్ట్–యోటా భాగస్వామ్యం తోడ్పడనుంది. ఇండియాఏఐ మిషన్ అనేది దేశంలోని కృత్రిమ మేధ వ్యవస్థను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ చొరవ. ఏఐ ఇన్నోవేషన్ ను ప్రోత్సహించడం, స్వదేశీ ఏఐ మోడళ్లను అభివృద్ధి చేయడం, పటిష్టమైన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను సృష్టించడం ఈ మిషన్ లక్ష్యం. దేశీ ఏఐ మోడల్స్‌ను రూపొందించడానికి సంబంధించి 2025 మే నాటికి ఇండియాఏఐ మిషన్‌కు 500 పైగా ప్రతిపాదనలు వచ్చాయి.

# ఇళ్ల కొనుగోళ్లపై ఆసక్తి ఎక్కడ ఎక్కువంటే..

దేశవ్యాప్తంగా ఆస్తుల కొనుగోళ్లపై ఆసక్తి పెరుగుతోందని నైట్ ఫ్రాంక్ తెలిపింది. ఇటీవల సంస్థ నిర్వహించిన 'బియాండ్ బ్రిక్స్‌ది పల్స్ ఆఫ్ హోమ్ బైయింగ్' సర్వేలో భాగంగా దేశంలో ఇళ్ల కొనుగోలుపై విభిన్న వర్గాల ప్రజల ఆసక్తులు ఎలా ఉన్నాయో తెలియజేసింది. చెన్నై (86 శాతం), ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (85 శాతం), అహ్మదాబాద్ (83 శాతం) ఇళ్ల కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు సర్వేలో పేర్కొంది. సర్వేలోని వివరాల ప్రకారం ఢిల్లీఎన్‌సీఆర్‌లోని గృహ కొనుగోలుదారులు నిర్మాణంలో ఉన్న ఆస్తుల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. బెంగళూరులో ఆ ఆస్తుల పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నారు. ఇళ్ల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అంశాల్లో ఆరోగ్య సదుపాయాలు, విద్యా సౌకర్యాల అందుబాటుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ అంశంలో హైదరాబాద్ (81 శాతం), కోల్‌కతా (80 శాతం) దీర్ఘకాలిక భద్రతా కారణాల దృష్ట్యా బలమైన కొనుగోళ్లపై ఆసక్తి చూపుతున్నారు. దేశంలోని టాప్ 8 టైర్1 నగరాల్లోని 1,629 మంది పట్టణ గృహ కొనుగోలుదారుల నుంచి వివరాలు సేకరించి ఈమేరకు నివేదిక రూపొందించారు. ఈ సర్వేలో మిలీనియల్స్, అధిక ఆదాయ వ్యక్తులు అత్యంత చురుకైన కొనుగోలుదారులుగా ఉన్నారని తేలింది. నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజాల్ మాట్లాడుతూ.. కొవిడ్19 అనంతర కాలంలో నివాస డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గింపు, స్టాంప్ డ్యూటీ రిబేట్లు వంటివి కొనుగోలుదారులకు కలిసి వస్తున్నాయని తెలిపారు. మారుతున్న జీవనశైలి, యువ కొనుగోలుదారుల్లో పెరిగిన ఆర్థిక సామర్థ్యం భారత రెసిడెన్షియల్ మార్కెట్‌ను పెంచుతోందని చెప్పారు.






## టెలిగ్రామ్‌లో గ్రోక్‌ఏఐ పాగా

కృత్రిమ మేధకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. దాంతో ఆన్‌లైన్ మెసేజింగ్ యాప్‌లు ఏఐను తమ ప్లాట్‌ఫామ్‌ల్లో భాగం చేస్తున్నాయి. అందులో భాగంగా టెలిగ్రామ్ ఎక్స్‌ఏఐతో భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్లు తెలిపింది. ఈమేరకు టెలిగ్రామ్ ప్లాట్‌ఫామ్‌లో ఎక్స్‌ఏఐ గ్రోక్ చాట్‌బాట్‌ను వాడేందుకు ఒప్పందం చేసుకుంది. ఈ డీల్ విలువ 300 మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు కొన్ని మీడియా సంస్థలు తెలిపాయి. దాంతోపాటు టెలిగ్రామ్ ద్వారా విక్రయించిన ఎక్స్‌ఏఐ సబ్‌స్క్రిప్షన్ల నుంచి ఇరు కంపెనీలకు 50 శాతం ఆదాయ భాగస్వామ్యం ఉన్నట్లు పేర్కొన్నాయి. టెలిగ్రామ్‌కు ఉన్న యూజర్ బేస్ గ్రోక్ విస్తరణకు కూడా ఎంతో తోడ్పడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. సంభాషణాత్మక ఏఐ సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన ఈ చాట్‌బాట్‌ను టెలిగ్రామ్ వినియోగదారులకు త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ తన ఎక్స్ ఖాతాలో దీనికి సంబంధించిన వివరాలు ప్రకటించినా, ఎక్స్‌ఏఐ ఇంకా దీనిపై అధికారిక ప్రకటన చేయలేదు. మార్కెట్‌లో ఇప్పటికే వాట్సప్, గూగుల్‌చాట్ వంటి మేసేజింగ్ యాప్‌ల్లో మెటా లామా, జెమిని వంటి ఏఐ టూల్స్ సేవలందిస్తున్నాయి. ఈ కంపెనీలకు మాతృసంస్థలుగా ఉన్న మెటా, గూగుల్ సొంతంగా తయారు చేసిన ఈ ఏఐ టూల్స్‌ను వాడుతున్నాయి. అయితే టెలిగ్రామ్‌కు ఆ అవకాశం లేదు. దాంతో తన ప్లాట్‌ఫామ్‌లో ఏఐ టూల్ వాడేందుకు ఎక్స్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకుందనే వాదనలున్నాయి.

## స్వల్ప ఊరట.. లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే గురువారం స్వల్ప లాభాల్లో కదలాడుతున్నాయి. ఈ రోజు ఉదయం 09:38 సమయానికి నిఫ్టీ33 పాయింట్లు పెరిగి 24,785కు చేరింది. సెన్సెక్స్ 141 పాయింట్లు పుంజుకుని 81,466 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 100.29 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 65 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.5 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.56 శాతం నష్టపోయింది. నాస్‌డాక్ 0.51 శాతం పడిపోయింది. పరిమిత శ్రేణి ట్రేడింగ్‌లో స్టాక్ సూచీలు బుధవారం నష్టాలతో ముగిశాయి. ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం ఐటీసీ షేరు నిన్నటి మార్కెట్ సెషన్లో 3% పడి సూచీల పతనానికి ప్రధాన కారణమైంది. నిన్న సూచీలు ఆద్యంతం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. మే నెల వారీ ఎక్స్‌పైరీ గడువు ముగింపు (నేడు), దేశీయ క్యూ4 జీడీపీ, ఏప్రిల్ పారిశ్రామికోత్పత్తి గణాంకాల వెల్లడి నేపథ్యంలో ఇన్వెస్టర్లు అచితూచి వ్యవహరిస్తున్నారు. నిన్నటి సెషన్‌లో ఎఫ్‌ఎంసీజీ, ఆటో, ఫార్మా షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. పీఎస్‌యూ బ్యాంకులు, మీడియా, ఇంధన షేర్లు రాణించాయి.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# రాబోయే ఐదేళ్లూ భగభగలే!

## పెరుగనున్న ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు

1850–1900 సగటు కంటే 1.5 డిగ్రీలకుపైగా అధికంగా నమోదయ్యే అవకాశం

2025–2029లో కనీసం ఒక అత్యధిక వేడి సంవత్సరం.. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక

ఆచరణకు దూరంగా పారిస్ వాతావరణ సదస్సు లక్ష్యాలు

**న్యూఢిల్లీ/వాషింగ్టన్:**

కర్బన ఉద్గారాలు, వాతావరణ మార్పుల ధాటికి భూగోళంపై ఉష్ణోగ్రతలు నానాటికీ పెరిగిపోతున్నాయి. వాతవరణ మార్పులను కట్టడి చేసేందుకు చేపడుతున్న చర్యలేవీ ఆశించిన ఫలితాలిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ఉష్ణోగ్రతల పెరుగుదలను పారిశ్రామికవిప్లవం కంటే ముందున్న స్థాయికి తగ్గించాలన్న లక్ష్యాలు నెరవేరడం లేదు. అభివృద్ధి చెందిన, పారిశ్రామిక దేశాల నిర్వాకం వల్ల ఈ లక్ష్యాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగోళం మరింత వేడెక్కడం ఖాయమని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంఓ)తోపాటు యునైటెడ్ కింగ్‌డమ్ వాతావరణ కార్యాలయం హెచ్చరించాయి. ఈ మేరకు బుధవారం ఒక నివేదిక విడుదల చేశాయి.

ఉష్ణోగ్రతలు పారిశ్రామిక యుగానికి ముందున్న ఉష్ణోగ్రతల కంటే 2025 నుంచి 2029 వరకు ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్‌కుపైగా అధికంగా నమోదు కావడానికి 70 శాతం అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూఎంఓ తేల్చి చెప్పింది. రాబోయే ఐదేళ్లలో కనీసం ఒక సంవత్సరం అత్యధిక వేడి కలిగిన సంవత్సరంగా రికార్డుకు ఎక్కడానికి 80 శాతం అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. 2024 సంవత్సరం అత్యధిక వేడి సంవత్సరంగా రికార్డుకెక్కింది. రాబోయే ఐదేళ్లలో ఈ రికార్డు బద్దలు కానున్నట్లు డబ్ల్యూఎంఓ అంచనా వేసింది. 1850-1900 నాటి సగటు ఉష్ణోగ్రతల కంటే 2024లో 1.5 డిగ్రీలకుపైగా అధిక ఉష్ణోగ్రత నమోదయ్యింది.



- ప్రపంచ ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 డిగ్రీలకు పరిమితం చేయాలని 2015లో జరిగిన పారిస్ వాతావరణ సదస్సులో లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు ప్రపంచ దేశాలు అంగీకారం తెలిపాయి.
- 2031-2035కు సంబంధించిన జాతీయ వా తావరణ ప్రణాళికలను దేశాలు ఈ ఏడాది ఐక్యరాజ్యసమితికి సమర్పించాల్సి ఉంది.
- 1850-1900 నాటి సగటు ఉష్ణోగ్రతలతో పోలిస్తే 2025 నుంచి 2029 దాకా ప్రపంచ ఉపరితల సగటు ఉష్ణోగ్రతలు ప్రతిఏటా 1.2 డిగ్రీల నుంచి 1.9 డిగ్రీల చొప్పున పెరుగుతాయని డబ్ల్యూఎంఓ నివేదిక తెలియజేసింది.
- 1850-1900 నాటి సగటు ఉష్ణోగ్రతల కంటే 2025 నుంచి 2029లో కనీసం ఒక సంవత్సరంలో ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్(2.7 డిగ్రీల ఫారెన్‌హీట్) అధికంగా నమోదయ్యే అవకాశం 86 శాతం ఉన్నట్లు పేర్కొంది.
- ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల ఎన్నెన్నో ప్రతికూల ప్రభావాలు ఉంటాయని డబ్ల్యూఎంఓ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ కో బారెట్ చెప్పారు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయని, రోజువారి జీవితాలకు, పర్యావరణానికి విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.
- ప్రపంచంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఆర్కిటిక్ ప్రాంతం వేగంగా వేడెక్కే ప్రమాదం కనిపిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ఇక్కడ మంచు చాలావరకు కరిగిపోతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.
- దక్షిణాసియాలో 2023లో మినహా గత కొన్నేళ్లలో మంచి వర్షాలే కురిశాయి. ఇక్కడ 2025 నుంచి 2029 దాకా సాధారణ కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని భావిస్తున్నట్లు ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. కొన్ని సీజన్లలో మాత్రం వర్షాలు పడకపోవచ్చని తెలియజేసింది.
- ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు పెరగడం వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులకు, తుపాన్లు, కరువులకు దారి తీస్తుందని కార్నెట్ యూనివర్సిటీకి చెందిన వాతావరణ శాస్త్రవేత్త నటాలీ మహొవాల్డ్ చెప్పారు. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ భూమిపై మనుషులు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతుంటారని స్పష్టంచేశారు.

# అమెరికాలో చైనా విద్యార్థులకు భారీ షాక్!



**వాషింగ్టన్:** అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. అమెరికాలో చైనా విద్యార్థుల వీసాలు రద్దు చేయడానికి ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఓ ప్రకటనలో వెల్లడించారు. దీంతో, చైనా విద్యార్థుల్లో టెన్షన్ మొదలైంది. మంత్రి మార్కో రూబియో తాజాగా ట్విట్టర్ వేదికగా..'అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయడానికి అమెరికా విదేశాంగ శాఖ హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖతో కలిసి పని చేస్తుంది. చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తాం. వీరిలో చైనా కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు ఉన్నవారు, కీలక రంగాలలో చదువుతున్నవారు కూడా ఉన్నారు. దీనికి సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. ఇక, అమెరికాలో భారత్, తర్వాత చైనా విద్యార్థులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అంతర్జాతీయ విద్యార్థుల్లో చైనా విద్యార్థులే రెండో స్థానంలో కొనసాగుతున్నాయి. 20232024 విద్యా సంవత్సరానికి గాను చైనా నుండి 2,70,000 మంది విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు.


**ట్రంప్ vs హార్వర్డ్**

మరోవైపు.. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (DHS) హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో కొత్త అంతర్జాతీయ విద్యార్థులను చేర్చుకోకుండా తాత్కాలికంగా నిలిపివేసింది. వర్సిటీలోని పరిశోధన భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులు.. చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో సమన్వయం చేసుకుంటున్నట్టు ఆరోపించింది. హార్వర్డ్ ఒక చైనీస్ పారామిలిటరీ గ్రూప్ సభ్యులకు శిక్షణ ఇస్తోందని డీహెచ్ఎస్ వ్యాఖ్యానించింది. చైనా విద్యార్థులు వామపక్ష భావజాలంతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు చేసింది.

ఇదిలా ఉండగా.. అమెరికా వీసాల విషయంలో ట్రంప్ సర్కార్ సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. యూఎస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అమెరికన్లు చేసే పోస్టులను, కామెంట్లను సెన్సార్ చేయడానికి ప్రయత్నించే విదేశీ అధికారులపై కొత్తగా వీసా నిషేధాన్ని ప్రకటించింది. అంతేకాకుండా తమ దేశానికి చెందిన సామాజిక మాధ్యమాలకు కంటెంట్‌ను తీసేయమని నోటీసులు పంపడం, ఒత్తిడికి గురిచేసిన వారిపైనా ఈ వీసా నిషేధం అమలుకానున్నట్లు అమెరికా పేర్కొంది. ఇటీవల పలు దేశాల ప్రభుత్వాల నుంచి యూఎస్ సోషల్ మీడియా కంపెనీలకు ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 'అమెరికా పౌరులు లేదా నివాసితులు తాము సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌లను, కామెంట్లను తొలగించమని ఒత్తిడికి గురిచేయడం, అరెస్టు వారెంట్లు జారీ చేయడం, యూఎస్ టెక్ కంపెనీలను సైతం ఒత్తిడికి గురిచేసే విదేశీ అధికారులను లక్ష్యంగా చేసుకొని ఈ కొత్త పాలసీ తీసుకొచ్చాం' అని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విదేశీ అధికారులు ఇలా అమెరికా పౌరులను, టెక్ కంపెనీలను ఒత్తిడికి గురిచేయడం అనైతికం అన్నారు. అంతేకాకుండా గ్లోబల్ కంటెంట్ మోడరేషన్ విధానాలు అవలంభించడం లేదా వారి అధికార పరిధి దాటి సెన్సార్‌షిప్ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఇతర దేశాల అధికారులు యూఎస్ టెక్ కంపెనీలను డిమాండ్ చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. అయితే ఏ దేశం పేరును గానీ, అధికారులను గానీ ఆయన నేరుగా ప్రస్తావించలేదు.

## 2026 జూన్‌లోగా బంగ్లా ఎన్నికలు: యూనస్

**ఢాకా:** బంగ్లాదేశలో నెలకొన్న రాజకీయ సంక్షోభం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. దేశంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నివైపుల నుంచి డిమాండ్లు, ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి 2026 జూన్ మధ్య ఎప్పుడైనా దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగవచ్చని ప్రకటించారు. జపాన్ పర్యటనలో ఉన్న ముహమ్మద్ యూనస్ తాజాగా టోక్యోలో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఎన్నికల నిర్వహణలో రాజకీయ వర్గాలలో అసహనం నెలకొన్నదని, ఎన్నికలు పూర్తయ్యాక, ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, అప్పుడు వారికి తాము బాధ్యతలను అప్పగిస్తామని అన్నారు.



మరోవైపు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో చెప్పాలని ప్రజలు పట్టుబడుతున్నారని, ఈ సంవత్సరం డిసెంబర్ నుంచి 2026 జూన్ మధ్యకాలంలో ఎన్నికలు నిర్వహించగలమన్నారు. ఎన్నికల సంస్కరణలు ఎంత త్వరగా చేయగలమనే దానిపై ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుందన్నారు. ఎన్నికల సంస్కరణలు నెమ్మదిగా సాగితే ఎన్నికల నిర్వహణకు అధిక సమయం పడుతుందన్నారు. 2026, జూన్ నాటికి ఎన్నికలు నిర్వహించేవిధంగా పనిచేస్తున్నామన్నారు. మరోవైపు డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్‌లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాజధాని ఢాకాతో సహా పలు నగరాల్లో బీఎన్‌పీ పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించింది. ఎన్నికల కాలక్రమాన్ని వాయిదా వేయవద్దని తాత్కాలిక ప్రభుత్వాన్ని బీఎన్‌పీ నేత తారిఖ్ రెహమాన్ కోరారు.



## ఓటీటీలోకి వచ్చేసిన బ్లాక్ బస్టర్
# హారర్ థ్రిల్లర్..
## స్ట్రీమింగ్ ఎక్కడంటే?

హారర్ చిత్రాలకు ఓటీటీలో మంచి ఆదరణ ఉంటుంది. థియేటర్స్‌లో ఆడని చిత్రాలు కూడా ఓటీటీలో హిట్ అవుతున్నాయి. అందుకే పలు ఓటీటీ సంస్థలు హారర్ చిత్రాలపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నాయి. ఇక హారర్ థ్రిల్లర్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించడంతో ఆహా ముందుంటుంది. ఇప్పటికే పలు తమిళ, మలయాళ హారర్ చిత్రలను తెలుగులో ప్రేక్షకుల ముందుకు తెచ్చిన ఆహా.. మరోసారి బ్లాక్ బస్టర్ హారర్ చిత్రంతో అలరించేందుకు రెడీ అయింది. తమిళ్ బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్ "డీమన్" నేటి(మే 29) నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. రమేశ్ పళనీవేల్ దర్శకత్వంలో, నిర్మాత ఆర్. సోమసుందరం నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం, భవాని మీడియా ద్వారా Aha ఓటీటీలో ప్రసారం కానుంది. సచిన్ మణి , అబర్నతి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో, సురుతి పేరియసామి, కుంకి అశ్విన్, రవీనా కీలక పాత్రల్లో అదరగొట్టారు. హారర్, సస్పెన్స్, ట్విస్ట్ లతో కూడిన కథనంతో డీమన్ ప్రేక్షకులను ఉర్రూతలూగించబోతున్నది. ఊహించని మలుపుతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా చేస్తుంది. చిత్రానికి రోనీ రాఫెల్ అందించిన సంగీతం, ఆర్.ఎస్. ఆనందకుమార్ చేసిన ఛాయాగ్రహణం, రవికుమార్ ఎం. చేసిన ఎడిటింగ్ మరింత అద్భుతంగా తీర్చిదిద్దాయి.

## వోడ్కా తాగండి అంటున్న
# ప్రభాస్ సీత..
## ఇదేమైనా బాగుందా?



ఒకప్పుడు పౌరాణిక పాత్రలు ధరించిన తారలు...ఆ సందర్భంలో ఎంతో నిష్టగా ఉండేవారని విన్నాం. ఉపవాసాలు చేస్తూ, కటిక నేల మీద నిద్రపోతూ.. దేవుని పాత్రల్ని పండించిన నటీ నటులను కన్నాం. అది నటనే అయినప్పటికీ ప్రజల భావోద్వేగాలతో అనుసంధానమై ఉన్న దేవుళ్లలా కనిపించాలంటే నిజంగా అంతటి దైవభక్తి ఉంటే తప్ప ఆ పాత్రల్ని పండించడం సాధ్యం కాదని అప్పటి వారి భావన. కేవలం పాత్రల్ని పండించడం మాత్రమే కాదు ఆ తర్వాత కూడా తమ నడవడిక, ప్రవర్తన కొంతయినా పద్ధతిగా ఉండేలా జాగ్రత్త పడేవారు. అయితే ఇదంతా గతం. ఇప్పుడు అంతటి చిత్తశుద్ధిని ఈనాటి తారల్లో చూడలేం. అది అలా ఉంచితే.. మనిషన్నాక కూసింత కళాపోషణ ఉండాలని పెద్దలు చెప్పారు. అలాగే సెలబ్రిటీలన్న తర్వాత కాసింత సామాజిక బాధ్యత కూడా ఉండాలని కూడా చెప్పారు..చెబుతున్నారు. కానీ తారల చెవికి అవి ఎక్కడం లేదు. సినిమాల ద్వారా సంపాదించుంటున్నది చాలదన్నట్టు ప్రకటనల్లోనూ వారే కనిపిస్తున్నారు. పోనీ అక్కడైనా కాస్త బాధ్యతగా ఉంటున్నారా? సిగిరెట్స్ నుంచి మద్యం దాకా ప్రజల ఆరోగ్యాల్ని హరించే ఉత్పత్తుల ప్రచారానికి కూడా సై అంటున్నారు. అది సరికాదని ఎందరు నెత్తి నోరూ బాదుకుంటున్నా కాసుల కక్కుర్తిలో కొట్టుకుపోతున్న సెలబ్రిటీల చెవిన పడడం లేదు. ఇటీవల టాలీవుడ్ అగ్రనటుడు బాలకృష్ణ ఓ మద్యం బ్రాండ్ ప్రచారంలో కనిపించడం విమర్శలకు గురైన విషయం తెలిసిందే. అదే క్రమంలో ఇప్పుడు మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కాకు బాలీవుడ్ టాప్ హీరోయిన్ కృతి సనన్ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. అంటే ఇక ఆమె యువత వోడ్కా తాగడాన్ని శక్తి వంచన లేకుండా ప్రోత్సహించనుందన్న మాట. 'కృతిని మా జట్టులోకి తీసుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది' అని బ్రాండ్ ప్రతినిధులు అంటున్నారు. తాము లక్ష్యంగా చేసుకున్న కొత్త తరం యువ వినియోగదారుల్లా ఆమె తెలివైన ది, స్టైలిష్ గా, నిర్భయంగా ఉంటుందని ఇది తమ మ్యాజిక్ మూమెంట్స్‌కు కొత్త అధ్యాయం'' అంటున్నారు. మరోవైపు 'మ్యాజిక్ మూమెంట్స్ అంటే అనుభూతిని సొంతం చేసుకోవడం మ్యాజిక్ కుటుంబంలో చేరడం చాలా ఉత్సాహంగా అనిపిస్తుంది మా భాగస్వామ్యం సరదాగా శక్తితో నిండి ఉంటుంది'' అంటూ కృతి సనన్ కూడా సంతోషం వ్యక్తం చేస్తోంది. సినీతారలు మద్యం ప్రచారంలో పాల్గొనడం పై విమర్శలు వస్తున్నా కృతి సనన్ సినిమా లాంటి యువ తారలు పట్టించుకోకపోవడం విచారకరం. మరోవైపు పొడుగు కాళ్ల సుందరి కృతిసనన్ మన తెలుగు సినిమాల్లో కూడా నటించింది. తాజాగా టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ సరసన ఆదిపురుష్‌లో సీతగా కూడా చేసింది. జయాపజయాల సంగతి ఎలా ఉన్నా... ఆదిపురుష్ చిత్రంలో సీతగా పౌరాణిక పాత్ర చేసిన తర్వాత ఆమె వోడ్కా ప్రచారంలో పాల్గొనడం ఎంత వరకూ సబబు? అనే ప్రశ్న వస్తోంది. మరి ఆమె ప్రచారాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో.


## 20 నిమిషాల పాత్రకి
# 20 కోట్లట
## పదేళ్ల క్రితం హీరో పాత్రకి అదే పారితోషికం



సినిమా రంగం ఎవరిని ఎప్పుడు నెత్తికి ఎక్కించుకుంటుందో ఎవరిని నేలకేసి కొడుతుందో అంచనా వేయడం అంత సులభం కాదు. అందుకు నిదర్శనంగా మన తెలుగు హీరోను చెప్పొచ్చు. వయసులో ఉన్నప్పుడు ఉరకలేసే ఉత్సాహంతో ఫైట్లూ, డ్యాన్సులూ వేసినా సమకాలికులైన హీరోలపై సాధించలేకపోయిన పైచేయిని..సక్సెస్‌నూ వృద్ధాప్యంలో సాధిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాడు బాలకృష్ణ. ఇటవలి కాలంలో సీనియర్ నటుల్లో బాలకృష్ణ అందుకుంటున్న విజయాలు మరెవ్వరికీ సాధ్యం కావడం లేదనేది వాస్తవం. నిజానికి యుక్తవయసులో ఉండగా కూడా బాలయ్య ఇంత సందడి చేయలేదని చెప్పొచ్చు. వయసులో ఉండగా చేయలేకపోయిన యాడ్స్‌లో కూడా ఆయన ఇప్పుడు సత్తా చాటుతుండడం దీనికో నిదర్శనం. ఈ నేపథ్యంలో తాజాగా సినీరంగంలో హల్‌చల్ చేస్తున్న ఒక వార్త మరోసారి బాలకృష్ణ సరికొత్త స్టామినాను చాటి చెబుతోంది. అదేమిటంటే జైలర్ 2 సినిమాలో అతిథి పాత్రలో బాలకృష్ణ కనిపించబోతున్నాడని, అందుకు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్నారని.. కేవలం 20 నిమిషాల నిడివి ఉండే పాత్ర కోసం బాలకృష్ణ ఏకంగా రూ.20కోట్లకు పైనే రెమ్యునరేషన్ ఇవ్వడానికి జైలర్2 నిర్మాతలు ఓకే అన్నారని తెలుస్తోంది. ఈ సమాచారం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది. ఒకప్పుడు అంటే దాదాపుగా ఒక పదేళ్ల క్రితం డిక్టేటర్ వంటి సినిమాల్లో నటించే సమయంలో బాలకృష్ణ మొత్తం సినిమాకి తీసుకున్న రెమ్యునరేషన్ కూడా దాదాపుగా అంతే ఉంటుందని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఒక సినిమా మొత్తం కనిపించే హీరోగా పదేళ్ల క్రితం తీసుకున్న పారితోషికాన్ని ఇప్పుడు కేవలం 20 నిమిషాల పాత్ర కోసం తీసుకుంటూ బాలకృష్ణ కొత్త రికార్డ్ సాధించారని చెప్పొచ్చు. మొదటి నుంచీ నిర్మాతలకు అందుబాటులో ఉండే హీరోగా బాలకృష్ణకు పేరుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా పారితోషికం రూపంలో నిర్మాతల నెత్తిన భారం మోపే వాడు కాదని అందుకే ఎన్ని ఫ్లాపులొచ్చినా బాలకృష్ణ చేతిలో సినిమాలు లేని పరిస్థితి ఎప్పుడూ లేదని అంటుంటారు. అంతెందుకు ఆయన రెమ్యునరేషన్ అమాంతం పెరిగిన ఈ పదేళ్లలో చూసుకున్నా... బాలకృష్ణ కెరీర్‌లో విజయాలకన్నా అపజయాలే ఎక్కువ.గత 2014లో లెజెండ్ తర్వాత లయన్, డిక్టేటర్, గౌతమ్ పుత్ర శాతకర్ణి, పైసా వసూల్, జై సింహా, కథానాయకుడు పార్ట్ 1, కథానాయకుడు పార్ట్ 2, రూలర్... వరకూ వరుస ఫ్లాపులే. ఆ తర్వాత 'అఖండ'తో మాత్రమే విజయాలు ప్రారంభమయ్యాయి. వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, ఢాకూ మహరాజ్..లు హిట్స్‌గా నిలిచాయి.అంటే పదేళ్లలో 9 ఫ్లాపులు, 4 మాత్రమే విజయాలు.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# పంజాబ్‌ను చిత్తు చేసిన ఆర్సీబీ
## తొమ్మిదేళ్ల తర్వాత ఫైనల్లోకి ఎంట్రీ



ఐపీఎల్ 2025లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో ఇవాళ (మే 29) జరిగిన క్వాలిఫయర్1 మ్యాచ్‌లో ఆర్సీబీ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆర్సీబీ తొమ్మిదేళ్ల తర్వాత ఫైనల్లోకి ఎంట్రీ ఇచ్చింది. పంజాబ్ జూన్ 1న జరిగే క్వాలిఫయర్2లో రేపు (మే 30) జరుగబోయే ఎలిమినేటర్ మ్యాచ్‌లో (గుజరాత్ వర్సెస్ ముంబై) విజేతతో తలపడుతుంది. aఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ ఆర్సీబీ బౌలర్లు ఆకాశమే హద్దుగా చెలరేగడంతో 14.1 ఓవర్లలో 101 పరుగులకే కుప్పకూలింది. హాజిల్‌వుడ్, సుయాశ్ శర్మ తలో 3, యశ్ దయాల్ 2, రొమారియో షెఫర్డ్, భువనేశ్వర్ కుమార్ తలో వికెట్ తీశారు. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ప్రభ్‌సిమ్రన్ సింగ్ (18), మార్కస్ స్టోయినిస్ (26), అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ప్రియాంశ్ ఆర్య 7, జోస్ ఇంగ్లిస్ 4, శ్రేయస్ అయ్యర్ 2, నేహల్ వధేరా 8, శశాంక్ సింగ్ 3, ముషీర్ ఖాన్ 0, హర్‌ప్రీత్ బ్రార్ 4 పరుగులకే ఔటయ్యారు. అనంతరం 102 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆర్సీబీ.. 10 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి దర్జాగా విజయతీరాలకు చేరింది. ఫిల్ సాల్ట్ (27 బంతుల్లో 56 నాటౌట్; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు అర్ధ శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లి 12, మయాంక్ అగర్వాల్ 19, రజత్ పాటిదార్ 15 (నాటౌట్) పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో జేమీసన్, ముషీర్ ఖాన్ తలో వికెట్ తీశారు.

**అతి పెద్ద విజయం**

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ చరిత్రలో బంతుల పరంగా ఆర్సీబీ అతి పెద్ద విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ మరో 60 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. గతంలో ఈ రికార్డు కేకేఆర్ పేరిట ఉండేది. 2024 సీజన్ ఫైనల్లో కేకేఆర్ ఎస్ఆర్‌హెచ్‌పై 57 బంతులు మిగిలుండగానే విజయతీరాలకు చేరింది.

**నాలుగోసారి..**

తొమ్మిదేళ్ల తర్వాత ఫైనల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆర్సీబీకి ఇది నాలుగో ఫైనల్ అవుతుంది. ఆర్సీబీ 2009, 2011, 2016 సీజన్లలో కూడా ఫైనల్‌కు చేరింది. అయితే మూడు సందర్భాల్లో ఈ జట్టుకు ఓటమే ఎదురైంది.



# క్రికెట్ పిచ్‌పైనే ఫైటింగ్..
## బంగ్లా బ్యాటర్‌పై సౌతాఫ్రికా బౌలర్ అటాక్..

ఢాకా: బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా ఎమర్జింగ్ జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో ప్లేయర్లు ఘర్షణ పడ్డారు. ఢాకాలో రెండు జట్ల మధ్య నాలుగు రోజుల మ్యాచ్ జరుగుతున్న సమయంలో.. మైదానంలోనే ఇద్దరు ప్లేయర్లు గొడవకు దిగారు. బంగ్లా బ్యాటర్ రిపన్ మోండల్‌పై .. సౌతాఫ్రికా పేస్ బౌలర్ షిపో నులి చేయిచేసుకున్నాడు. పిచ్‌పై వాగ్వాదానికి దిగారు. బంగ్లా బ్యాటర్‌కు సఫారీ బౌలర్ పంచ్ ఇచ్చాడు. ఫీల్డ్ అంపైర్‌తో పాటు మిగితా ఆటగాళ్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు. బంగ్లా బ్యాటర్‌పై మరో దక్షిణాఫ్రికా ఫీల్డర్ దూసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ప్రస్తుతం ఆటగాళ్లపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మ్యాచ్ అధికారులు త్వరలో రిపోర్టును సమర్పించనున్నారు. ఓ క్రికెట్ వెబ్‌సైట్ ప్రకారం.. నులి బౌలింగ్‌లో స్ట్రెయిట్ సిక్సర్ కొట్టాడు రిపన్. దీంతో ఆ ఇద్దరు ఒకరిపై ఒకరు చూపులు విసురుకున్నారు. ఆ తర్వాత బ్యాటింగ్ పార్ట్నర్, నాన్ స్ట్రయికర్ వద్దకు బ్యాటర్ వెళ్లాడు. ఆ సమయంలో బంగ్లా బ్యాటర్ మీదకు సౌతాఫ్రికా బౌలర్ దూసుకువచ్చాడు. ఏదో మాటలు అనుకుని, ఒకర్ని ఒకరు తోసేసుకున్నారు. ఆ తర్వాత ఆ గొడవ పెద్దగా మారింది. బ్యాటర్ రిపన్ హెల్మెట్‌ను బౌలర్ నులి లాగేశాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది.

# ప్లే ఆఫ్స్ చరిత్రలో అత్యంత చెత్త రికార్డు మూటగట్టుకున్న పంజాబ్

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఐపీఎల్ 2025లో భాగంగా ఆర్సీబీతో ఇవాళ (మే 29) జరుగుతున్న క్వాలిఫయర్1 మ్యాచ్‌లో 14.1 ఓవర్లలో 101 పరుగులకే కుప్పకూలిన పంజాబ్.. ఐపీఎల్ ప్లే ఆఫ్స్ చరిత్రలో అతి తక్కువ ఓవర్లు ఆడిన జట్టుగా చెత్త రికార్డును నమోదు చేసింది. గతంలో ఈ రికార్డు ఢిల్లీ క్యాపిటల్స్ పేరిట ఉండేది. 2008 సీజన్‌లో ఢిల్లీ 16.1 ఓవర్లు మాత్రమే బ్యాటింగ్ చేసింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ చేసిన 101 పరుగుల స్కోర్ ఐపీఎల్ ప్లే ఆఫ్స్ చరిత్రలో నాలుగో అత్యల్ప స్కోర్‌గానూ రికార్డైంది.

**ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లో అత్యల్ప స్కోర్లు**

- 82 డెక్కన్ ఛార్జర్స్ vs RCB, DY పాటిల్, 2010 (3వ స్థానం ప్లేఆఫ్)
- 87 DC vs RR, ముంబై, 2008 SF
- 101 LSG vs MI, చెన్నై, 2023 ఎలిమినేటర్
- 101 PBKS vs RCB, ముల్లన్‌పూర్, క్వాలిఫైయర్ 1
- 104 డెక్కన్ ఛార్జర్స్ vs CSK, DY పాటిల్, 2010 SF

కాగా, ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ ఆర్సీబీ బౌలర్లు ఆకాశమే హద్దుగా చెలరేగడంతో 14.1 ఓవర్లలో 101 పరుగులకే కుప్పకూలింది. హాజిల్‌వుడ్, సుయాశ్ శర్మ తలో 3, యశ్ దయాల్ 2, రొమారియో షెఫర్డ్, భువనేశ్వర్ కుమార్ తలో వికెట్ తీశారు. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ప్రభ్‌సిమ్రన్ సింగ్ (18), మార్కస్ స్టోయినిస్ (26), అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ప్రియాంశ్ ఆర్య 7, జోస్ ఇంగ్లిస్ 4, శ్రేయస్ అయ్యర్ 2, నేహల్ వధేరా 8, శశాంక్ సింగ్ 3, ముషీర్ ఖాన్ 0, హర్‌ప్రీత్ బ్రార్ 4 పరుగులకే ఔటయ్యారు. 102 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆర్సీబీ.. 30 పరుగుల వద్ద కోహ్లి (12) వికెట్ కోల్పోయింది. 4 ఓవర్ల అనంతరం ఆ జట్టు స్కోర్ 30/1గా ఉంది. సాల్ట్ (14), మయాంక్ అగర్వాల్ (0) క్రీజ్‌లో ఉన్నారు.



# వరల్డ్ బౌలింగ్ లీగ్‌లో కోహ్లి పెట్టుబడి..




భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి... వరల్డ్ బౌలింగ్ లీగ్ (డబ్ల్యూబీఎల్)లో అడుగు పెడుతున్నాడు. ఇప్పటికే పలు రంగాల్లో పెట్టుబడులు పెట్టిన కోహ్లి... డబ్ల్యూబీఎల్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుడిగా మారాడు. డబ్ల్యూబీఎల్‌లో భాగంగా ఇటీవల తొలి జట్టు ఓఎమ్‌జీ ఫ్రాంచైజీని ప్రకటించింది. ఇప్పుడు తాజాగా క్రికెట్ సూపర్ స్టార్ కోహ్లి భాగస్వామ్యాన్ని బహిర్గతం చేసింది. 'నేను 11 ఏళ్ల వయసులో బౌలింగ్ చేయడం ప్రారంభించా. 12 ఏళ్ల వయసు నుంచి బంతిని తిప్పేందుకు ప్రయతిస్నస్తున్నా. ఈ లీగ్‌లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. వ్యాపారాభివృద్ధి కోణంలోనూ ఇది మంచి అడుగు అనుకుంటున్నా. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొత్త క్రీడలను ప్రోత్సహించాల్సిందే. ఈ 1 సిరీస్‌లో మా జట్టు పురోగతి చూస్తే ముచ్చటేస్తోంది. డబ్ల్యూబీఎల్ వ్యూహాత్మక పెట్టుబడి దారుడిగా, సహ యజమానిగా ఉండడం ఉత్సాహాన్నిస్తోంది'అని విరాట్ కోహ్లి వెల్లడించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com